నమస్తే తెలంగాణ
కరీంనగర్
5 | కరీంనగర్, గురువారం 25 జూలై 2024 | KARIMNAGAR

కరీంనగర్‌లో బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారీ కేక్‌ను కట్ చేస్తున్న మేయర్ సునీల్‌రావు, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావు, మాజీ మేయర్ రవీందర్ సింగ్

మెడికల్ కాలేజీ ఇన్‌చార్జి ప్రిన్సిపాల్‌గా శాలిని

కరీంనగర్ విద్యానగర్, జూలై 24 : కరీంనగర్ ప్రభుత్వ మెడికల్ కాలేజీ ఇన్‌చార్జి ప్రిన్సిపాల్‌గా ప్రొఫెసర్ శాలిని బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ప్రిన్సిపాల్‌గా పని చేసిన లక్ష్మీనారాయణ సాధారణ బదిలీల్లో భాగంగా నర్సంపేట మెడికల్ కాలేజీకి బదిలీ అయ్యారు. జనరల్ సర్జరీ డిపార్ట్‌మెంట్‌లో ప్రొఫెసర్, హెచ్‌వోడీగా పనిచేస్తున్న డాక్టర్ శాలినికి డీఎంఈ, ఇన్‌చార్జి ప్రిన్సిపాల్‌గా నియమించారు. ఈసందర్భంగా బదిలీ అయిన ప్రిన్సిపల్ లక్ష్మీనారాయణను ఘనంగా సన్మానించారు. జీజీహెచ్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ వీ రారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ శాంతన్, ఇన్‌చార్జి ఆర్ ఎంవో డాక్టర్ నవీన, టీవీవీపీ కరీంనగర్ అధ్యక్షుడు డాక్టర్ సాయిని నరేందర్ అభినందనలు తెలిపారు.

ఇన్‌చార్జి ప్రిన్సిపల్‌గా ప్రొఫెసర్ డాక్టర్ శాలినిని అభినందిస్తున్న వైద్యులు

వందేళ్లూ వర్ధిల్లు

హ్యాపీ బర్త్‌డే రామన్న

- ఘనంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పుట్టినరోజు వేడుకలు

యంగ్ డైనమిక్ లీడర్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ పుట్టిన రోజు వేడుకలు ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా ఘనంగా జరిగాయి. ఊరూవాడా అంబరాన్నంటాయి. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలివచ్చి ఎక్కడికక్కడ ఆలయాల్లో పూజలు చేశారు. రక్తదానాలు, అన్నదానాలు చేశారు. పలు చోట్ల మొక్కలు నాటి, గిఫ్ట్ ఏ స్మైల్ కింద సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించారు.

కేటీఆర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి

రాజన్న సిరిసిల్ల, జూలై 24 (నమస్తే తెలంగాణ): బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పుట్టిన రోజు వేడుకలను ఉమ్మడి జిల్లాలో ఘనంగా జరుపుకున్నారు. సిరిసిల్లలో నాఫ్స్‌కాబ్ మాజీ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి, మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, నాయకులతో కలిసి అంబేద్కర్ చౌరస్తాలో కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. జిల్లా దవాఖానలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన రక్తదాన శిబిరంలో 48మంది కార్యకర్తలు స్వచ్ఛందంగా రక్తదానం చేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఉపాధి లేక ఆత్మహత్య చేసుకున్న నేత కార్మికుల కుటుంబాలకు ఆర్థిక సాయం చేశారు. హైదరాబాద్‌కు చెందిన ఎన్ అనురాగ్‌రెడ్డి సహకారంతో ఆత్మ హత్య చేసుకున్న కుడిక్యాల నాగరాజు, తడుక శ్రీనివాస్ కుటుంబాలకు తలా ₹25వేల విలువైన చెక్కును తెలంగాణ భవన్‌లో అందజేశారు. అలాగే కరీంనగర్‌లోని తెలంగాణచౌక్‌లో బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్ ఆధ్వర్యంలో వేడుకలకు మేయర్ యాదగిరి సునీల్‌రావు, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావు, మాజీ మేయర్ రవీందర్‌సింగ్ హాజరై కేక్ కట్ చేశారు. అనంతరం పలువురికి పూలు, పండ్ల మొక్కలను పంపిణీ చేశారు. రామగుండం నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పాల్గొన్నారు. శ్రీధర్మశాస్త్ర నిత్యఅన్నదాన వేదికలో అన్నదానం చేశారు. ఆశ్రమంలో చద్దర్లు పంపిణీ చేశారు. గోదావరిఖనిలోని యూనియన్ కేంద్ర కార్యాలయంలో టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి కేక్‌కట్ చేశారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కౌశికహరి గోదావరిఖనిలోని అమ్మ పరివార్ ఆశ్రమంలో అనాథ పిల్లల మధ్య కేక్ కట్ చేశారు. అనంతరం ఆశ్రమం షెడ్డు రేకుల కోసం ₹20వేల ఆర్థిక సాయం అందించారు. పాలకుర్తి మండలం జయ్యారంలో బీఆర్ఎస్ నాయకుడు పోతరాజుల లింగయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా, వారి కుటుంబానికి ₹10వేలు అందజేశారు.

సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్‌లో రక్తదాన శిబిరంలో నాఫ్స్‌కాబ్ మాజీ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు, తోట ఆగయ్య, నాయకులు

చదువులతల్లి కల నెరవేరేలా..

- కేటీఆర్ బర్త్‌డే సందర్భంగా ఇంటర్ విద్యార్థి మధులతకు బైజూస్ ట్యాబ్
- సద్వినియోగం చేసుకొని ఇటీవలే ఐఐటీ పాట్నాలో సీటు • ఆర్థిక ఇబ్బందులతో ఉన్నత చదువుకు ఆటంకాలు • సాయం చేయాలని సోషల్ మీడియాలో పోస్టులు
- స్పందించిన అధికారులు.. ఉన్నతాధికారులకు నివేదిక
- గిరిజన శాఖ నుంచి ₹1.80లక్షలు మంజూరు

హైదరాబాద్‌లో చెక్కును అందుకుంటున్న మధులత

వీర్నపల్లి (ఎల్లారెడ్డిపేట), జూలై 24: ఉన్నత చదువులు చదవాలని కలగన్న గిరిపుత్రికకు 'గిఫ్ట్ ఏ స్మైల్' వెన్నుతట్టింది. రెండేళ్ల క్రితం సిరిసిల్ల ఎమ్మెల్యే, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పుట్టిన రోజు సందర్భంగా ఇచ్చిన ₹80వేల ఖరీదు చేసే బైజూస్ కంటెంట్ ట్యాబ్ ఐఐటీ సీటు సాధించేందుకు తోడ్పడింది. వీర్నపల్లి మండలం గోన్యా నాయక్ తండాకు చెందిన బడావత్ రాములు-సరోజ దంపతుల మూడో కూతురైన మధులత సారంపల్లి టీటీడబ్ల్యూ హాస్టల్‌లో ఉంటూ ఇంటర్మీడియట్ చదివింది. మొదటి సంవత్సరం చదువుతున్నప్పుడు ఇచ్చిన ఆ ట్యాబ్‌ను ఆ పేదింటి విద్యార్థిని పూర్తిగా సద్వినియోగం చేసుకున్నది. ఇటీవల జేఈఈ మెయిన్స్‌లో సత్తా చాటింది. 824 ర్యాంకు సాధించి, బీహార్‌లోని పాట్నా ఐఐటీలో సీటు పొందింది. ఈ నెల 27న అడ్మిషన్ పొందాల్సి ఉండగా, ఆర్థిక ఇబ్బందులతో వెళ్లలేని పరిస్థితి నెలకొన్నది. గ్రామానికి చెందిన యువకులకు విషయం తెలియడంతో మధులత ఆర్థిక పరిస్థితి గురించి సోషల్ మీడియాలో ఇటీవల పోస్టులు పెట్టగా, సిరిసిల్ల అడిషనల్ కలెక్టర్ ఖీమ్యా నాయక్ స్పందించారు. ఆయన ఆదేశాలతో రెండ్రోజుల కింద జిల్లా ఎస్టీ వెల్ఫేర్ అధికారి జనార్దన్, అధికారులు కలిసి మధులత ఇంటికి వెళ్లి ఆమెతో మాట్లాడారు. కుటుంబ స్థితిగతుల వివరాలు నమోదు చేసుకున్నారు. ఉన్నతాధికారులకు నివేదించారు. సమాచారం తెలుసుకున్న సీఎం రేవంత్‌రెడ్డి ఎక్స్ వేదికగా గిరిజన సంక్షేమ శాఖ ద్వారా చదువుకు అయ్యే ఖర్చులు అందిస్తామని తెలిపారు. ఈ క్రమంలో మధులతను బుధవారం హైదరాబాద్ పిలిపించుకొని ఎస్టీ కమిషన్ చైర్మన్ బెల్లయ్యనాయక్, గిరిజన సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శరత్, గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ సర్వేశ్వర్ చేతుల మీదుగా ₹1.54లక్షల చెక్కును అందించారు. ప్రస్తుతం ₹30వేలు వ్యక్తిగత బ్యాంకు ఖాతాలో జమ చేస్తామని, చదువు పూర్తయ్యే దాకా పూర్తి ఖర్చు గిరిజన సంక్షేమ శాఖ నుంచి మంజూరు చేస్తామని హామీ ఇచ్చినట్టు కుటుంబ సభ్యులు తెలిపారు.

ఆగస్టు ఒకటి నుంచి ఎల్ ఎల్ బీ పరీక్షలు

కమాన్‌చౌరస్తా, జూలై 24 : శాతవాహన యూనివర్సిటీ పరిధిలో ఆగస్టు ఒకటి నుంచి ఎల్ఎల్‌బీ ఆర్11, ఆర్ 19 సప్లిమెంటరీ పరీక్షలు ఉంటాయని పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ శ్రీరంగ ప్రసాద్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సెమిస్టర్ 1 పరీక్షలు ఆగస్టు ఒకటి నుంచి, సెమిస్టర్ 2 పరీక్షలు ఆగస్టు రెండో తేదీ నుంచి ప్రారంభమవుతాయని వివరించారు. వీరికి యూనివర్సిటీ కామర్స్ బిజినెస్ మేనేజ్‌మెంట్ కళాశాలలో పరీక్షా కేంద్రం ఏర్పాటు చేశామని చెప్పారు. అలాగే బీపీఈడీ నాలుగో సెమిస్టర్ పరీక్షలు ఆగస్టు ఒకటి నుంచి, బీపీఈడీ రెండో సెమిస్టర్ పరీక్షలు ఆగస్టు రెండో తేదీ నుంచి ప్రారంభమవుతాయని తెలిపారు.

నాడు సిరిశాల.. నేడు ఉరిశాల

కార్మిక క్షేత్రంలో మళ్లీ మరణమృదంగం

- ఇప్పటికే ఎనిమిది మందికిపైగా బలవన్మరణం
- రాష్ట్రంలో 12 మందికిపైగా కార్మికుల ఆత్మహత్యలు, ఆకలిచావులు
- ప్రభుత్వంతో తాడోపేడో తేల్చుకునే దిశగా జేఏసీ అడుగులు
- మూడు రోజులుగా రిలే నిరాహారదీక్షలు
- నేడు సిరిసిల్ల బంద్.. ఎల్లుండి అసెంబ్లీ ముట్టడి
- ఇప్పటికే 2వేలకుపైగా మరమగ్గాలను తుక్కుకింద విక్రయించిన నేతన్నలు

ఒకనాడు సిరిశాలగా ఉన్న సిరిసిల్ల.. సమైక్య రాష్ట్రంలో ఉరిసిల్లగా మారి తిరిగి స్వరాష్ట్రంలో పునర్జీవం పోసుకున్నది. మళ్లీ కాంగ్రెస్ పాలనలో సంక్షోభంలోకి వెళ్లింది. ఇటు రాష్ట్రం, అటు కేంద్రం వివక్షతో కార్మికక్షేత్రంలో మళ్లీ మరణమృదంగం మోగుతున్నది. ఇప్పటికే ఎనిమిది మంది చనిపోగా.. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు పన్నెండు మంది నేతన్నలు ఆకలిచావులు, ఆత్మహత్యలు జరగడం కలకలం రేపుతున్నది. అయితే ప్రభుత్వం నుంచి వర్క్ ఆర్డర్స్ రాకపోవడం, ఇదే సమయంలో సబ్సిడీల ఊసే లేకపోవడంతో వస్త్ర సంక్షోభం రోజురోజుకూ ముదురుతున్నది. దాదాపు 2వేల మరమగ్గాలను నేతన్నలు తుక్కు కింద విక్రయిస్తున్న దుస్థితి కనిపిస్తున్నది. ఇది ఇలాగే కొనసాగితే మరింత విపత్కర పరిస్థితిని ఎదుర్కొనే ప్రమాదముండగా, దీనిపై తాడోపేడో తేల్చుకునే దిశగా జేఏసీ కదులుతున్నది. 'సిరిసిల్ల వస్త్ర పరిశ్రమను రక్షించాలి.. నేతన్నలకు ఉపాధి కల్పించాలి' అనే డిమాండ్‌తో మూడు రోజులుగా సిరిసిల్లలో రిలే నిరాహార దీక్షలు చేస్తున్న నేతన్నలు.. ప్రభుత్వం తమ డిమాండ్లను నేరవేర్చాలని నేడు సిరిసిల్ల బంద్‌కు పిలుపు నిచ్చారు. అప్పటికీ దిగిరాకపోతే ఈనెల 27న అసెంబ్లీని ముట్టడిస్తామని హెచ్చరించారు.

తుక్క కిందకు అమ్మిన సంచాలను డీసీఎం వ్యాన్‌లో వేసి తరలిస్తూ..

కరీంనగర్, జూలై 24 (నమస్తే తెలంగాణ ప్రతినిధి) : తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో అమలు చేసిన పథకాలను యథావిధిగా కొనసాగించడంతోపాటు వస్త్ర పరిశ్రమను నిలబెట్టేందుకు నేతన్నలు ఇప్పటికే పలు డిమాండ్లను ప్రభుత్వం ముందు పెట్టారు. అయితే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి స్పందన లేకపోవడంతో తాడో పేడో తేల్చుకునేందుకు సిద్ధమయ్యారు. సిరిసిల్ల పవర్‌లూం వస్త్ర పరిశ్రమ అనుబంధ సంస్థల ఐక్యవేదిక (జేఏసీ) ఆధ్వర్యంలో మూడు రోజులుగా సిరిసిల్ల పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో రిలే నిరాహార దీక్షలు చేస్తున్నారు. ఈ పోరాటానికి బీఆర్ఎస్, బీజేపీ, సీపీఐ, సీఐటీయూ వంటి సంఘాల నాయకులు మద్దతు తెలుపుతున్నారు. జేఏసీ ప్రధానంగా ప్రభుత్వం ముందు పలు డిమాండ్లు పెట్టింది. పవర్‌లూం పరిశ్రమలో 10 హెచ్‌పీల వరకు ఉచిత విద్యుత్ అందించాలని, ఆపైన నాలుగో కేటగిరి కింద పరిగణించి 50 శాతం సబ్సిడీ ఇవ్వాలని, బతుకమ్మ చీరెలు, లేదా జనతా వస్త్రాల పథకాన్ని అమల్లోకి తేవాలని, స్కూల్ డ్రెస్‌ల వంటి ఆర్డర్స్‌ను వెంటనే ఇవ్వాలని, సిరిసిల్లలో యార్న్ డిపో ఏర్పాటు చేయాలని, వర్కర్ టూ ఓనర్ పథకాన్ని పూర్తి చేయాలని, 10 శాతం యార్న్ సబ్సిడీ అందించడంతోపాటు త్రిఫ్ట్ ఫండ్, నేతన్న బీమా అమలు చేసి కార్మికులకు పీఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలనే డిమాండ్లు పెట్టింది. వీటితోపాటు వస్త్ర పరిశ్రమ పరిశ్రమను శాశ్వతంగా సంక్షోభం నుంచి బయట పడేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరింది. ఈ డిమాండ్లను ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ముందు పెట్టిన స్పందన లేకపోవడంతో రిలే నిరాహార దీక్షలకు పూనుకున్నది. మూడు రోజులుగా దీక్షలు చేస్తున్నా స్పందన రాకపోవడంతో గురువారం సిరిసిల్ల బంద్‌కు పిలుపు నిచ్చింది. అయినా ప్రభుత్వం దిగి రాకపోతే.. ఈ నెల 27 అసెంబ్లీ ముట్టడి చేస్తామని హెచ్చరించింది.

స్వరాష్ట్రంలో దూరమైన కష్టాలు

సమైక్య రాష్ట్రంలో సిరిసిల్ల ఊరిశాలగా మారిన విషయం తెలిసిందే. వైఎస్సార్ సీఎంగా ఉన్నప్పుడు వందలాది మంది కార్మికులు నూలు పోగునే ఊరితాడుగా మార్చుకున్నారు. ఆత్మహత్యలు చేసుకోవడంతో ఆకలిచావులతో ప్రాణాలు కోల్పోయారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత కేసీఆర్ ప్రభుత్వం నేతన్నలను కష్టాలను నుంచి గట్టెక్కించడానికి ఒక్కో పథకాన్ని తెచ్చింది. దశలవారీగా అమలు చేసి.. వారి జీవన ప్రమాణాలు పెంచింది. అందుకు విప్లవాత్మక నిర్ణయాలను తీసుకున్నది. బతుకమ్మ చీరెలు, ఆర్వీఎం స్కూల్ యూనిఫామ్స్, క్రిస్మస్, రంజాన్ వస్త్రాలు, యార్న్ సబ్సిడీ, త్రిఫ్ట్, నేతన్నకు బీమా, నేతన్నకు పింఛన్, మర మగ్గాల ఆధునీకరణ, వర్కర్ టూ ఓనర్ పథకం అమలు కోసం ₹350 కోట్లతో వర్క్ షెడ్ల నిర్మాణం, నేతన్నకు రుణమాఫీ, పావలా వడ్డీరుణాలు, మరమగ్గాలకు జియోట్యాగింగ్, సిరిసిల్లలో అప్పారెల్ పార్కు, నేతన్నల నైపుణ్యం పెంపు కోసం వివిధ రకాల మేళాల నిర్వహణ, విద్యుత్ వినియోగంలో సబ్సిడీ ఇలా ఎన్నో అమలు చేసింది. నిరంతరం చేతినిండా పని కల్పించేందుకు చేసిన కృషితో నేతన్నలు ఒక్కో మెట్టు ఎక్కుతూ.. ఆర్థిక స్వావలంబన చేకూర్చుకున్నారు. ఆర్థికంగా నేతన్నల కుటుంబాలు నిలదొక్కుకున్నాయి. జీవితాల్లో కొత్త వెలుగులు నిండాయి.

రాష్ట్రం, కేంద్రం వివక్షే?

స్వరాష్ట్రంలో నేతన్నల ఆత్మహత్యలు ఆపేందుకు మానవీయ కోణంలో ప్రవేశపెట్టిన బతుకమ్మ చీరలు ఆర్డర్లు ఏడేళ్ల పాటు ఇచ్చారు. అందుకు ఏటా దాదాపు ₹350 కోట్ల బడ్జెట్ కేటాయించారు. బతుకమ్మ, రంజాన్, క్రిస్మస్ సందర్భంగా కేసీఆర్ ప్రభుత్వం కోటి చీరలను పంపిణీ చేసింది. మహిళలకు మేలు చేకూర్చడంతోపాటు నేతన్నలకు భరోసానివ్వడంలో భాగంగా ఈ నిర్ణయాన్ని అమలు చేసింది. మరోవైపు నేతన్నలను ఆదుకోవడమే కాకుండా శాశ్వత పరిష్కారం కోసం సిరిసిల్లకు మెగా పవర్‌లూం క్లస్టర్ ఏర్పాటు చేయాలని కేటీఆర్ మంత్రిగా ఉన్నప్పుడు పలుసార్లు కేంద్ర మంత్రులను కలిసి విన్న వించారు. తాజాగా బండి సంజయ్ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన నేపథ్యంలోనూ సిరిసిల్లకు క్లస్టర్ వచ్చేలా చూడాలని లేఖ రాశారు. దీనిపై అడ్డగోలుగా మాట్లాడడమే తప్ప కేంద్రం నుంచి ఎటువంటి స్పందన రాలేదు. తాజా కేంద్ర బడ్జెట్‌లోనూ ఇదే నిర్లక్ష్యం కనిపించింది. వస్త్ర పరిశ్రమ సంక్షోభాన్ని గట్టెక్కించడానికి ఎటువంటి చర్యలు తీసుకోలేదు. దీనిపై బండి సంజయ్ ఇప్పటివరకు స్పందించలేదు. అలాగే కాంగ్రెస్ పాలనలో నేతన్నలు ఆత్మహత్యలు చేసుకుంటున్న సమయంలో సిరిసిల్లకు వెళ్లిన మంత్రులు పొన్నం ప్రభాకర్, కాంగ్రెస్ నాయకులు, అక్కడ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎన్నికలు ముగియగానే బకాయిల చెల్లింపులతోపాటు వర్క్‌ఆర్డర్లు ఇస్తామని, నేతన్నలను గత ప్రభుత్వాలకన్నా బాగా ఆదుకుంటామంటూ చెప్పారు. కానీ, నేటివరకు వారు చెప్పిన మాటల్లో ఒక్కటీ అమలు కాలేదు. నేతన్నలపై ఇటు రాష్ట్ర ప్రభుత్వం.. అటు కేంద్రం ప్రభుత్వం రెండు నిర్లక్ష్యం చూపుతుండడంతో నేతన్నలు తమ భవిష్యత్‌పై ఆందోళన చెందుతున్నారు. తాడో పేడో తేల్చుకుంటే తప్పా ఈ సమస్యకు పరిష్కారం దొరకదని ఆందోళనకు దిగారు.

అసెంబ్లీని ముట్టడిస్తాం

రాష్ట్ర ప్రభుత్వ ఏకపక్ష నిర్ణయాలతోనే వస్త్ర పరిశ్రమలో సంక్షోభం నెలకొంది. తక్షణమే 15 కోట్ల మీటర్ల వస్త్ర ఆర్డర్లు ఇచ్చి నేతన్నలకు ఊపాధి కల్పించాలి. 10 హెచ్‌పీల వరకు మరమగ్గాలకు ఉచిత విద్యుత్ అందించాలి. నాలుగో కేటగిరిలో చేర్చి సబ్సిడీ కొనసాగించాలి. వస్త్ర పరిశ్రమకు రావాల్సిన ₹180 కోట్లను వెంటనే విడుదల చేయాలి. 2023 వరకు పెండింగ్‌లో ఉన్న యార్న్ సబ్సిడీ విడుదల చేయాలి. వర్క్‌టూ ఓనర్ పథకాన్ని పూర్తి చేసి కార్మికులకు అందించాలి. సంక్షోభాన్ని వెంటనే పరిష్కరించి నేతన్నల ఆత్మహత్యలను నివారించాలి. ప్రభుత్వం దిగి రాకపోతే.. ఈ నెల 27 వేలాది మంది కార్మికులతో అసెంబ్లీని ముట్టడిస్తాం. దీంతోపాటు గురువారం సిరిసిల్ల బంద్‌కు వ్యాపార, వాణిజ్య వర్గాల ప్రజలు సహకరించాలి. ప్రభుత్వం తమ డిమాండ్లను ఆషామాషీగా తీసుకోవద్దని వేడుకుంటున్నం. ఈ విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యం జరిగినా మళ్లీ ఊరిశాలగా సిరిసిల్ల మారుతుంది.

- మూషం రమేశ్, తెలంగాణ పవర్‌లూమ్స్ వర్కర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు

నేతన్నలతో రాజకీయం చేయద్దు

- నాఫ్స్‌కాబ్ మాజీ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు డిమాండ్

రాజన్న సిరిసిల్ల, జూలై 24 (నమస్తే తెలంగాణ) : నేతన్నలతో రాజకీయాలు చేయడం సరికాదని నాఫ్స్‌కాబ్ మాజీ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు హితవు పలికారు. వస్త్ర పరిశ్రమ అభివృద్ధి కోసం బీఆర్ఎస్ సర్కారు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను యథావిధిగా కొనసాగించాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వస్త్ర పరిశ్రమను ఆదుకోవాలని సిరిసిల్ల అంబేద్కర్ చౌరస్తాలో నేతన్నలు చేపట్టిన దీక్షలు బుధవారం మూడో రోజుకు చేరుకోగా.. కొండూరి, మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి ఆధ్వర్యంలో నాయకులు, కౌన్సిలర్లు సంఘీభావం తెలిపారు. ఈసందర్భంగా కొండూరి మాట్లాడుతూ, కేసీఆర్ సర్కారు చేపట్టిన సంక్షేమ పథకాలతోనే వలసబాట పట్టిన కార్మికులంతా వాపస్ వచ్చారని, సంతోషంగా పనిచేసుకున్నారని గుర్తు చేశారు. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 8 నెలల్లో వస్త్ర పరిశ్రమ సంక్షోభంలోకి వెళ్లి నేతన్నలు ఇబ్బంది పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అయినా ప్రభుత్వం పట్టించుకోక పోవడం దారుణమన్నారు. ఎన్నికల్లో రాజకీయాలుంటాయని, గెలిచిన తర్వాత ప్రజల మేలు కోరి పథకాలు అమలు చేయాల్సిన అవసరం ప్రభుత్వాలపై ఉంటుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వివక్ష చూపుతున్నదని, బతుకమ్మ చీరలు, ఆర్‌వీఎం ఆర్డర్లు ఇవ్వక పోవడం, విద్యుత్ రాయితీలు రద్దు చేయడంతో వస్త్ర పరిశ్రమ సంక్షోభంలో కూరుకు పోయిందని ఆవేదన చెందారు.

నేతన్న దీక్షలకు మద్దతు తెలిపిన అనంతరం మాట్లాడుతున్న నాఫ్స్‌కాబ్ మాజీ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు, మున్సిపల్ వైస్‌పర్సన్ జిందం కళ, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి

ముస్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ మాట్లాడుతూ, మాజీ మంత్రి కేటీఆర్ వస్త్ర పరిశ్రమకు అనేక రాయితీలు ఇచ్చి నేతన్నలకు అండగా నిలిచారన్నారు. బతుకమ్మ చీరల స్థానంలో మరేవైనా ఆర్డర్లు ఇచ్చి నేతన్నలకు ఉపాధి కల్పించాలని కోరారు. కార్యక్రమంలో ముస్సిపల్ వైస్‌చైర్మన్ మంచె శ్రీనివాస్, కౌన్సిలర్లు దార్నం అరుణ, దిడ్డి మాధవీ, నాయకులు బొల్లి రాంమోహన్, సెస్‌డరెక్టర్ దార్నం లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ప్రెస్ క్లబ్‌లో సమావేశంలో మాట్లాడుతున్న చేనేత ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు రాపోలు వీర మోహన్

కాంగ్రెస్ పాలనలో నేతన్నల ఆత్మహత్యలు

- చేనేత ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు వీరమోహన్

సిరిసిల్ల టౌన్, జూలై 24: కాంగ్రెస్ ఎనిమిది నెలల పాలనలో పన్నెండు మంది నేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకున్నారని చేనేత ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు రాపోలు వీరమోహన్ ఆందోళన వ్యక్తం చేశారు. సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆర్థిక సమస్యలతో కుటుంబాన్ని పోషించలేని కార్మికులకు ఉపాధి కల్పించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తున్నదని మండిపడ్డారు. ఇప్పటి వరకు చేనేతపై ఎటువంటి అధికారిక సమీక్ష లేకపోవడం బాధాకరమన్నారు. చేనేత ఐక్య వేదిక రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఇప్పటికే సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి నేత కార్మికుల సమస్యలు దృష్టికి తీసుకెళ్లామని చెప్పారు. అయినా కొత్త ప్రభుత్వంలో మరింత నిరాశ ఎదురవుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని చేనేత కార్మికుల వ్యవస్థపై ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించాలని కోరారు. చేనేతకు ప్రత్యేక బ్యాంకు ఏర్పాటు చేయాలని, ప్రత్యేక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో చేనేత ఐక్య వేదిక రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు గుజ్జె తార, ఉపాధ్యక్షురాలు పత్తిపాక పద్మ, రాష్ట్ర యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆంకరపు మహేశ్, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణకు మోదీ అన్యాయం

- సీపీఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి

కరీంనగర్‌లోని కమాన్ చౌరస్తాలో కేంద్ర మంత్రుల దిష్టి బొమ్మను దహనం చేస్తున్న సీపీఐ నాయకులు

తెలంగాణ చౌక్, జూలై 24 : తెలంగాణ ప్రజలు ఎనిమిది మంది ఎంపీలను గెలిపిస్తే ప్రధాని మోదీ రాష్ట్రానికి తీరని అన్యాయం చేశారని సీపీఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి ధ్వజమెత్తారు. మౌనం వహించిన బీజేపీ ఎంపీలు వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు కరీంనగర్ జిల్లా కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో బుధవారం కమాన్ చౌరస్తాలో కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌కుమార్ దిష్టిబొమ్మలను దహనం చేశారు. ఈ సందర్భంగా మర్రి వెంకటస్వామి మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ సర్కారు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు నుంచి వివక్ష చూపుతున్నదని విమర్శించారు. మోదీ తెలంగాణకు వచ్చిన ప్రతిసారి రాష్ట్ర ఏర్పాటును వ్యతిరేకించారని గుర్తు చేశారు. ఇప్పుడు బడ్జెట్‌లో మొండిచేయి చూపిన చూపారని మండిపడ్డారు. ఆందోళనలో నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్‌రెడ్డి, ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి టేకుమల్ల సమ్మయ్య, జిల్లా అధ్యక్షుడు కటికరెడ్డి బుచ్చన్న, కౌన్సిల్ సభ్యుడు పైడిపల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

ఆసాములు, యజమానుల ఆందోళన

- పరిశ్రమకు వినియోగించే విద్యుత్‌ను నాలుగో కేటగిరిలో చేర్చాలని డిమాండ్
- సెస్ కార్యాలయం ఎదుట ధర్నా

అక్రమ వసూళ్లు ఆపాలని డిమాండ్ చేస్తూ సిరిసిల్ల సెస్ కార్యాలయం ముందు ధర్నా చేస్తున్న జేఏసీ నాయకులు, కార్మికులు

రాజన్న సిరిసిల్ల, జూలై 24 (నమస్తే తెలంగాణ): సిరిసిల్ల మరమగ్గాల పరిశ్రమకు వినియోగించే విద్యుత్‌ను నాలుగో కేటగిరిలో చేర్చాలంటూ సిరిసిల్ల పవర్‌లూం అనుబంధ సంఘాల ఐక్యవేదిక (జేఏసీ) డిమాండ్ చేసింది. బుధవారం సిరిసిల్ల సహకార విద్యుత్ సంస్థ ఎదుట పరిశ్రమ యజమానులు, ఆసాములు, కార్మికులు, యజమానులు పెద్ద సంఖ్యలో ధర్నా చేశారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మూషం రమేశ్, పంతం రవి మాట్లాడుతూ, గత ప్రభుత్వం మరమగ్గాలకు యూనిట్‌కు ₹2 సబ్సిడీ ఇస్తే కాంగ్రెస్ ప్రభుత్వం